

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## రేపు గ్రీవెన్స్‌కు సీఎం చంద్రబాబు దూరం

అర్జీలు స్వీకరించనున్న ఇద్దరు మంత్రులు

మంగళగిరి(చైతన్యరథం): కార్యకర్తలు, ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు ప్రతి శనివారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ కార్యక్రమానికి ఈ శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకావడం లేదు. సీఎం అందుబాటులో లేని కారణంగా ఇద్దరు మంత్రులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని పార్టీ కార్యాలయ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతులకు విత్తనాల కొరత రానివ్వద్దు

- జులైలో భారీవర్షాలకు నష్టపోయిన రైతులకు రూ.36 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ
- పొలాల్లో పురుగు మందుల పిచికారికి డ్రోన్ల వినియోగం
- వ్యవసాయ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

3 లో



# త్వరలోనే జన్మభూమి-2



- తొలివిడత నామినేటెడ్ పోస్టుల భర్తీ కూడా..
- రూ.100కే పార్టీ సభ్యత్వం
- కార్యకర్తల ప్రమాద బీమా రూ.5లక్షలకు పెంపు
- ఏడు శ్వేతపత్రాలు, జగన్‌రెడ్డి ఫేక్ ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- 15న అన్న క్యాంటీన్ల ప్రారంభం
- ప్రజల అర్జీల పరిష్కారానికి తగు యంత్రాంగం
- టీడీపీ పొలిట్‌బ్యూరో సమావేశం నిర్ణయాలు
- వెల్లడించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, పొలిట్‌బ్యూరో సభ్యుడు కాల్వ
- పలు అంశాలపై నేతలు, శ్రేణులకు అధినేత, సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం

2 లో

## హాకీలో కంచు మోత!

- కాంస్య పతకం గెలిచిన పురుషుల హాకీ జట్టు
- స్పెయిన్‌పై 2-1 తేడాతో భారత్ విజయం
- పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు నాలుగో పతకం

6 లో

## పొలిటికల్ పెన్‌కౌంటర్



జగను సీఎంగా ఉండివుంటే క్యాలెండర్ ప్రకారం పథకాలన్నీ వచ్చి ఉండేవి. ఆ తేడాను ప్రజలు గమనిస్తున్నారు. ప్రజలకు మనం దగ్గరగా ఉంటే చాలు.. ప్రజలే ఎన్డీయే ప్రభుత్వాన్ని దించేస్తారంటూ జగన్ చేస్తోన్న వ్యాఖ్యలకు పార్టీ శ్రేణులే నవ్వుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా దూసుకుపోతుంటే.. జగన్ ఇంకా అబద్ధాలతోనే కాలం వెళ్లదీస్తున్నారంటూ వ్యాఖ్యానిస్తున్నారు.

ఐదేళ్లుగా సాగెనుగా
అబద్ధాల పాలన
మొహంమొత్తి రాష్ట్రజనం
నడ్డివిరిచె కద జగనా!!

అబద్ధాలు చెప్పినోడె
చెప్పునంటు అబద్ధాలు.!
పదేపదే చెబుతున్నడు
అవే అవే అబద్ధాలు?

ఏ మాటకు ఆ మాటా
జగను మాట నీటిమూట!?
కూటమి కొట్టిన దెబ్బకు
పడిపోయెను.. నోటిమాట!!

ఉట్టికెగర లేని జగను
స్వర్గానికి ఎగురునా!
ఫ్యాను పార్టి అదిలిస్తే....
చంద్రబాబు భయపడునా!!

-మహాదేవ

## దక్షిణాదికి గోల్డ్‌హబ్‌గా మంగళగిరి

అభివృద్ధి చేస్తామన్న మంత్రి నారా లోకేష్



- చేనేత కళాకారుల ఆదాయం పెరిగేలా కార్యాచరణ
- పార్టీలకతీతంగా సంక్షేమం, అభివృద్ధి
- ప్రతి అడుగు సమస్యల శాశ్వత పరిష్కారం వైపే
- పేదరికం లేని మంగళగిరి కోసం నా నిరంతర కృషి
- పద్మశాలీయ బహూత్తమ సంఘం సామాజిక సేవలు భేష్
- కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన లోకేష్

4 లో



3 లో

## అధినేత పిలుపుతో అవధుల్లేని ఆనందం

సామాన్య కార్యకర్తలపై చంద్రబాబు ఆప్యాయత

## ఐటీ పరిశ్రమల స్థాపన కోసం దేశంలోని టాప్-10 పారిశ్రామికవేత్తలతో చర్చిస్తాం: లోకేష్

5 లో

ఎర్ర చందనం రక్షణకు సహకారం...

## ఏనుగుల సమస్యకు పరిష్కారం

- ఏడు అంశాలపై ఆంధ్రప్రదేశ్ - కర్ణాటక అంతర్రాష్ట్ర ఒప్పందం
- వెల్లడించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి.ఖండ్రే

- వివరాలు 8 లో..

## వినతులతో జనం, వైసీపీ బాధితుల బారులు

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన మంత్రులు జనార్ధన్‌రెడ్డి, డోలా
- ప్రతి సమస్య పరిష్కరించేలా చర్యలు
- చివరి ఫిర్యాదు వరకూ ప్రతి సమస్యను క్షుణ్ణంగా తెలుసుకున్న మంత్రులు
- కొన్ని అర్జీలపై అక్కడికక్కడే అధికారులకు ఫోన్లు



7 లో

అవయవ దాతల భౌతిక కాయాలకు..

## అధికార లాంఛనాలతో అంతిమ సంస్కారం

- మార్గదర్శకాలు జారీ చేసిన వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ

- వివరాలు 9 లో..

ఏపీకి కందిపప్పు

## కేటాయించండి

- కేంద్రమంత్రికి నాదెండ్ల వినతి

- వివరాలు 9 లో..

# దక్షిణాదికి గోల్డ్‌హబ్‌గా మంగళగిరి

## అభివృద్ధి చేస్తామన్న మంత్రి నారా లోకేష్

- చేనేత కళాకారుల ఆదాయం పెరిగేలా కార్యాచరణ
- పార్టీలకతీతంగా సంక్షేమం, అభివృద్ధి
- ప్రతి అడుగు సమస్యల శాశ్వత పరిష్కారం వైపే
- పేదరికం లేని మంగళగిరి కోసం నా నిరంతర కృషి
- పద్మశాలీయ బహూత్తమ సంఘం సామాజిక సేవలు భేష్
- పద్మశాలి బహూత్తమ సంఘం కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన లోకేష్



మంగళగిరి(చైతన్యరథం): పద్మశాలీయ బహుత్తమ సంఘం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం, ఆదర్శనీయమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి రాంజానమ్మ చెరువు ప్రాంగణంలో పద్మశాలి బహుత్తమ సంఘం ఆధ్వర్యాన నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని మంత్రి లోకేష్ గురువారం ఉదయం ప్రారంభించారు. అందుకోసం శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి ఆలయ ప్రాంగణానికి చేరుకున్న లోకేష్, బ్రాహ్మణి దంపతులకు బహుత్తమ సంఘం పెద్దలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న లోకేష్, బ్రాహ్మణి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పద్మశాలీయ బహుత్తమ సంఘం చేపట్టే కార్యక్రమాలకు తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. మంగళగిరి చేనేతలు తన ఆత్మ బంధువులని, ఎన్నికల్లో వారు తనపై చూపిన అభిమానం జీవితంలో మరువలేనన్నారు. మంగళగిరి చేనేతకు గత వైభవం తెచ్చేందుకు అన్ని చర్యలూ చేపడతామని చెప్పారు. చేనేత కార్మికుల ఆదాయం పెంచడానికి పైలెట్ ప్రాతిపదికగా డిజైన్లను ఏర్పాటు చేసి టాటా తనేరా కంపెనీతో మార్కెట్ లింకేజీ చేశామని చెప్పారు. చేనేతలో భాగస్వాములు అయిన అన్ని విభాగాల కార్మికులకు ఆదాయం పెరిగే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నాం. త్వరలోనే జీవో 58 సమస్య కూడా పరిష్కారం అవుతుందని లోకేష్ అన్నారు. మంగళగిరిలో ఉన్న స్వర్ణకారులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా మెరుగైన డిజైన్ల తయారీ చేసే శిక్షణ ఇస్తామని అన్నారు. దక్షిణ భారత దేశానికి గోల్డ్‌హబ్‌గా మంగళగిరిని తీర్చిదిద్దడానికి సహకారంగా 25 ఎకరాల్లో ప్రత్యేక గోల్డ్ హబ్ ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించామని లోకేష్ తెలిపారు. మంగళగిరిలో పెద్ద ఎత్తున పేరుకుపోయిన అనేక సమస్యలు ఉన్నాయి. నేను వేసే ప్రతి అడుగు సమస్యల శాశ్వత పరిష్కారం దిశగానే ఉంటుందని స్పష్టం చేశారు. మూడు నెలలు రాజకీయాల కోసం పోరాడాం. ఇప్పుడు 4 ఏళ్ల 9 నెలలు రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి నియోజకవర్గ సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేద్దాం అని లోకేష్ పిలుపునిచ్చారు. మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా కళ్యాణ మండపం నిర్మించారు. సంఘం నిర్వహించే సేవా కార్యక్రమాల్లో యువతకు భాగస్వామ్యం కల్పించాలని లోకేష్ అన్నారు. మంగళగిరి చరిత్ర తెలుసుకోవడంతో పాటు చరిత్రను కాపాడటం కోసం యువత అన్ని కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అందరి అభివృద్ధి, చేనేత, స్వర్ణకారుల సంక్షేమం కోసం మంత్రి లోకేష్‌కు పలు సూచనలు చేశారు. జీఎస్టీపై కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తామని, ఒకవేళ కేంద్రం ఒప్పుకోని పక్షంలో జీఎస్టీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని మురుగుడు హనుమంతరావు అన్నారు. పెద్దలందరితో చర్చించిన తరువాత అన్ని కార్యక్రమాలు చేపడతామని లోకేష్ హామీఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతరావు, పంచుమర్తి అనురాధ, నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాస్, పద్మశాలీయ బహుత్తమ సంఘం పెద్దలు పాల్గొన్నారు.





















చైతన్యరథం



# హాకీలో కంచు మోత!

- స్పెయిన్‌పై 2-1 తేడాతో భారత్ విజయం
- కాంస్య పతకం గెలిచిన పురుషుల హాకీ జట్టు
- పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు నాలుగో పతకం



పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు నాలుగో పతకం లభించింది. భారత పురుషుల హాకీ జట్టు కాంస్యం సాధించింది. దీంతో పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ పతకాల సంఖ్య నాలుగుకు చేరింది. గురువారం మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్ లో భారత్ 2-1 తేడాతో స్పెయిన్ ను ఓడించింది.

మ్యాచ్ పొడవునా ఉన్న భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ రెండు గోల్స్ తో భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. హర్మన్ ప్రీత్ సింగ్ (30వ నిమిషం, 33వ నిమిషం) రెండు గోల్స్ చేశాడు. తొలి క్వార్టర్‌లో ఇరు జట్లు గోల్ చేయలేకపోయాయి. రెండో క్వార్టర్ ఆరంభంలో (18వ నిమిషం) స్పెయిన్ ఆటగాడు మార్క్ మిరల్లెస్ పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చాడు. దీంతో ఆ జట్టు ఆధిక్యంలోకి వెళ్లింది. 29వ నిమిషంలో భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించింది. దాని హర్మన్ ప్రీత్ గోల్‌గా మలిచేందుకు ప్రయత్నించినా స్పెయిన్ గోల్ కీపర్ అడ్డుకున్నాడు.

వెంటనే మరో పెనాల్టీ కార్నర్ లభించగా భారత్ దానిని సద్వినియోగం చేసుకుంది. ఈ సారి హర్మన్ ప్రీత్ ఎలాంటి పొరపాటు చేయకుండా బంతి గోల్ పోస్ట్‌లోకి పంపి స్కోరును 1-1తో సమం చేశాడు. మూడో క్వార్టర్ మొదలైన కాసేపటికే పెనాల్టీ కార్నర్ తో హర్మన్ ప్రీత్ మరో గోల్ చేశాడు. దీంతో భారత్ 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత మూడు పెనాల్టీ కార్నర్లు సాధించిన ఇండియా వాటిని గోల్స్‌గా మలచలేకపోయింది. మ్యాచ్ మరో నిమిషంలో ముగుస్తుందనగా స్పెయిన్‌కు ఓ పెనాల్టీ కార్నర్ లభించింది. భారత గోల్ కీపర్ శ్రీజేశ్ దానిని అద్భుతంగా అడ్డుకున్నాడు. 60వ నిమిషంలో ప్రత్యర్థికి మరో పెనాల్టీ కార్నర్ రాగా.. సద్వినియోగం చేసుకోలేకపోయింది. దీంతో భారత్ 2-1 తేడాతో స్పెయిన్‌పై విజయం సాధించింది.

ఈ మ్యాచ్‌తో అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలికిన శ్రీజేశ్ భారత్ గెలిచిన అనంతరం ఉద్వేగానికి గురయ్యాడు. ఆనందంతో గోల్ పోస్ట్ ఎక్కి సంబరాలు చేసుకున్నాడు. భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ అతడిని తన భుజాలపై ఎత్తుకుని మైదానమంతా కలియ తిరిగాడు. ఇతర ఆటగాళ్లు కూడా శ్రీజేశ్‌ను అభినందించారు.


ఈ కాంస్యంతో ఒలింపిక్స్‌లో భారత్ హాకీ 52 ఏళ్ల తర్వాత వరుసగా రెండు కాంస్య పతకాలు దక్కించుకున్నట్లయింది. గత టోక్యో ఒలింపిక్స్ లోనూ భారత్ కాంస్యం గెలిచింది. అంతకుముందు 1968, 1972లో టీమ్ ఇండియా కంచుమోత మోగించింది.

## నాలుగుకు పెరిగిన భారత్ పతకాల సంఖ్య

కాగా, తాజాగా హాకీలో సాధించిన కాంస్యంతో భారత్ పారిస్ ఒలింపిక్స్ లో సాధించిన పతకాల సంఖ్య 4కి పెరిగింది. ఈ నాలుగు పతకాలు కాంస్యాలే. అంతకుముందు, మూడు పతకాలు షూటింగ్ లో వచ్చాయి. 10 మీటర్ల మహిళల వ్యక్తిగత ఎయిర్ పిస్టల్ లో మను భాకర్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్ లో మనుభాకర్, సరబ్ జోత్ సింగ్, పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ ఈవెంట్ లో స్వప్నిల్ కుశాలే కాంస్యాలు సాధించారు.



## అద్భుత విజయం: సీఎం చంద్రబాబు



అమరావతి: పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత పురుషుల హాకీ జట్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. పారిస్‌లో భారత హాకీ జట్టు అద్భుత విజయం.. ఎంతో సంతోషాన్నిచ్చిందని ఎక్స్‌లో చంద్రబాబు పోస్ట్ చేశారు. ఒలింపిక్స్‌లో వరుసగా 2 కాంస్య పతకాలు సాధించిన పురుషుల హాకీ జట్టుకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు.

## ఎంతో గర్వకారణం: లోకేష్



అమరావతి: పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత పురుషుల హాకీ జట్టుకు మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. పారిస్‌లో కాంస్యం గెలిచిన భారత హాకీ జట్టు విజయం.. బంగారం కంటే ఎక్కువగా ప్రకాశిస్తోందన్నారు. భారత హాకీ జట్టు అద్భుతమైన ప్రదర్శన చేసిందన్నారు. ప్రతి గోల్ చరిత్రలో నిలిచిపోతుంది. ఈ విజయం ఎంతో గర్వకారణమని ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ ప్రశంసలు కురిపించారు.

## మంత్రి అనగాని అభినందనలు



అమరావతి(చైతన్యరథం): పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత హాకీ జట్టుకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అభినందించారు. 52 ఏళ్ల తర్వాత వరుసగా రెండు ఒలింపిక్స్‌లో భారత జట్టు కాంస్య పతకం సాధించడం దేశానికి గర్వకారణమన్నారు. 2020టోక్యో ఒలింపిక్స్ లోనూ భారత్ హాకీ జట్టు కాంస్య పతకం సాధించిందని గుర్తు చేశారు. ఈ పతకం భారత జాతీయ క్రీడ అయిన హాకీకి పునర్వైభవం తీసుకువస్తుందన్నారు. కెప్టెన్ హర్మన్ ప్రీత్, కీపర్ శ్రీజేష్ పతక సాధనలో కీలక పాత్ర పోషించినందుకు అభినందనలు తెలియజేశారు. హాకీ జట్టు ఇచ్చిన స్ఫూర్తితో భారత క్రీడాకారులు మరిన్ని పతకాలు గెలవాలని మంత్రి అనగాని ఆకాంక్షించారు.

# నిజమైన లబ్ధిదారులకే టిడ్కో ఇళ్ల హక్కుపత్రాలు జారీ

- చిలకలూరిపేటలో అన్న క్యాంటీన్, టిడ్కో ఇళ్లను పరిశీలించిన నారాయణ, ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): టిడ్కో ఇళ్ల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత పాలనలో టిడ్కో ఇళ్లు పూర్తి చేసి వాటిని నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ, చిలకలూరిపేట టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గేటెడ్ కమ్యూనిటీ స్థాయిలో టిడ్కో ఇళ్ల ప్రాంగణాలు అభివృద్ధి చేస్తున్నామని, మార్చి చివరి నాటికి అన్ని హంగులతో వాటిని లబ్ధిదారులకు అందిస్తామని వారు తెలిపారు. గురువారం చిలకలూరిపేటలో అన్న క్యాంటీన్ భవనం, టిడ్కో గృహ సముదాయాన్ని మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి పరిశీలించారు. తొలుత చిలకలూరిపేట ఎన్ఆర్‌టీ సెంటర్‌లోని అన్న క్యాంటీన్ భవనాన్ని పరిశీలించారు. పనుల పురోగతి, వసతులపై అధికారులతో మాట్లాడారు. అనంతరం టిడ్కో గృహ సముదాయంలో ఇళ్లను పరిశీలించారు. [illegible] ... 100 అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన 103 [illegible]

[illegible] ... 100-200 ... [illegible]

[illegible] ... 4 ... [illegible]

ఈ సందర్భంగా మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడుతూ... [illegible] ... 4,512 టిడ్కో ఇళ్లను ... 1008 ఇళ్లు 58 శాతం ... 5,520 ఇళ్లలో ... [illegible] ... 300 చదరపు అడుగుల ఇళ్లను ఉచితంగా ఇవ్వనున్నారు.


## తుమ్మపూడిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

- మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో పారిశుద్ధ్య పనులు
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు
- గత ఐదు రోజులుగా ప్రత్యేక వైద్య బృందం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



మంగళగిరి (చైతన్యరథం): [illegible]

## ఎమ్మెల్యే చొరవతో పరిశుభ్రంగా ప్రభుత్వ పాఠశాల పరిసరాలు



మడకశిర (చైతన్యరథం): [illegible]

## జగన్‌కు 900 మందితో భద్రత కావాలా?

- చంద్రబాబు పాలన చూసి ఓర్వలేక విష ప్రచారం
- టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శ



అమరావతి: 900 మందితో సీఎం స్థాయిలో తనకు భద్రత కల్పించాలని జగన్ కోరడం వెనక [illegible]


## ఎన్టీఆర్ విగ్రహానికి మరమ్మత్తులు



అధికారులకు మాజీ చైర్మన్ కోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆదేశం

వెల్లూరు (చైతన్యరథం): [illegible]

## నందిగామ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో తీసుకువెళ్తా



నందిగామ (చైతన్యరథం): [illegible]

**విద్యార్థికి తంగిరాల సౌమ్య 10వేల నగదు ప్రోత్సాహకం**

[illegible]